మెగా ఎన్ఎస్వీ క్యాంపు

రాయికల్, ఫిబ్రవరి 20: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో గురువారం మెగా ఎన్ఎస్వీ (నాన్ స్కాల్పల్ వెసెక్టమీ) శస్త్రచికిత్స శిబిరం నిర్వహించారు. డీఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ యాకుబ్ పాషా మోటిమోడ్ విధానంలో కోత-కుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్సలు చేశారు. ఈ శిబిరంలో దవాఖాన సూపరింటెండెంట్ శశికాంత్, వైద్యులు సతీశ్, రవిశంకర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

జగిత్యాల, ఫిబ్రవరి 20: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జగిత్యాల సర్కిల్ ఎస్ఈ సాలియా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలో ఈనెల 18వ తేదీ వరకు 5,167 మిలియన్ యూనిట్లు నమోదైనట్లు పేర్కొన్నారు. రాబోయే మూడు నెలల్లో గణనీయంగా విద్యుత్ డిమాండ్ ఉంటుందని తెలిపారు. వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. లోడ్ అధికంగా పడుతున్న ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 121 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, అలాగే 30 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచినట్లు పేర్కొన్నారు.

ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు

మట్టి తరలించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన

కోరుట్ల, ఫిబ్రవరి 20: ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్యప్రసాద్ హెచ్చరించారు. కోరుట్ల పట్టణ శివారులోని ఏసుకోని గుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు చేపడుతుండగా గురువారం ఆయన పరిశీలించారు. అక్రమంగా మట్టి తరలించేందుకు ఉపయోగించిన జేసీబీని గుర్తించిన కలెక్టర్ సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మట్టి, ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకోని గుట్ట ప్రాంతంలో సర్వే నంబర్ 1254లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని కమిషనర్ బట్టు తిరుపతికి సూచించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలన్నారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కొడిమ్యాల, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో సతీశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని సూచించారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్

ధర్మపురి, ఫిబ్రవరి 20: జిల్లా కేంద్రంలో గురువారం బీఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన బిల్లవేని వెంకటేశ్ నియామకమయ్యారు. వెంకటేశ్‌ను ధర్మపురి వాసులు అభినందించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

సారంగాపూర్, ఫిబ్రవరి 20: గ్రామ పంచాయతీల నిర్వహణ, అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయాలని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీవో సలీంకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం గతేడాది ఫిబ్రవరిలో ముగియగా, అప్పటి నుంచి ట్రాక్టర్ డీజిల్, మరమ్మతులు, బ్లీచింగ్, బయోటెక్స్, దోమల నివారణ మందు, పారిశుధ్య పనులు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇతర పనులు పన్నులు వసూలు చేసి చేపడుతున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి20: ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులో వివరాలు, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యా రెడ్డి వర్చువల్‌గా జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 5 -15 ఏళ్ల లోపు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్ డేట్ చేయించుకోవాలన్నారు. 18 ఏళ్లు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసీల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం పాఠశాలలో క్యాం పులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, డీఈవో డీ మాధవి, జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమారి, ఎల్‌డీఎం వెంకటేశ్, సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కోడ్ ముగిశాక ప్రొసిడింగ్స్ పంపిణీ

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ ఉంటే విచారించి అర్హత మేరకు మంజూరు పత్రాలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన గ్రామాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను వెరిఫైచేసి ప్రభుత్వానికి వివరాలు అందించేందుకు నివేదికను ఈనెల 27 నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు.మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీవో కాళిందిని, జడ్పీ సీఈవో నరేందర్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీశ్ బాబు, డీపీవో వీర బుచ్చయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 20: రామగుండం కార్పొరేషన్ పరిధిలోచేపట్టిన అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్, బల్దియా ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష సూచించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల పనితీరుపై ఇన్ చార్జి కమిషనర్ జే అరుణ శ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్

సారంగాపూర్, ఫిబ్రవరి 20: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, మండలంలోని పెంబట్ల, కోనాపూర్ దుబ్బ రాజన్న ఆలయంలో ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహిస్తుండడంతో పారిశుధ్య నిర్వహణపై చర్చించారు. గ్రామాల వారీగా పారిశుధ్య సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించి విధులు కేటాయించాలని కార్యదర్శులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనులు చేయించాలని ఆదేశించారు. ఎంపీవో మహ్మద్ సలీం, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

ఎల్ఐసీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మారుతీనగర్, ఫిబ్రవరి 20: మెట్‌పల్లి పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట మూడు, నాలుగో తరగతి ఉద్యోగులు గురువారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు, నాలుగో తరగతి ఉద్యోగుల నియామకంలో భారతీయ జీవిత బీమా సంస్థ ట్రేడ్ యూనియన్ అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గుర్తింపు కోసం దేశమంతటా గంటపాటు సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఈ సమ్మెలో ఎల్ఐసీ ఉద్యోగులు శ్రీనివాస్, ప్రభాకర్, రత్నాకర్, బాబుమియా, శ్రీనివాస్, రాజేశ్‌గౌడ్, వాణి, మానిక, రవీందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ సమావేశం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 20: జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో గురువారం డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలు, సంస్థలకు అనుగుణంగా యువతకు ఎలాంటి స్కిల్స్‌లో శిక్షణ ఇస్తే త్వరగా ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ, ఆయా శాఖల అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ ఎన్జీవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

CHANGE OF NAME

★ Emjyala Akhil S/o Emjyala Ravinder (Old Name) H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to EMJALA AKHIL S/o EMJALA RAVINDER (New Name)
NTK-00000

★ Emjyala Ravinder S/o Lachaiah (Old Name) H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to EMJALA RAVINDER S/o LACHAIAH (New Name)
NTK-00000

★ Emjyala Lavanya W/o Ravinder (Old Name) H.No. 4-84/1, Lingampeta, Chandurthi mandal, Rajanna Sircilla Dist., my surname was changed to EMJALA LAVANYA W/o EMJALA RAVINDER (New Name)
NTK-00000

CHANGE OF NAME

SURABHI BHARATHI, W/O. PURUSHOTHAM RAO (Old name) R/o. H.No. 3-7/2, BANDANKAL VILLAGE, MANDAL MUSTABAD, DIST. RAJANNA SIRCILLA, T.S. INDIA-505404. Hereby declare that I have changed my name as SURABHI BHARATHI DEVI W/O. SURABHI PURUSHOTHAM RAO (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నీటి తొట్టీల ఏర్పాటు

పక్షుల కోసం నీటి తొట్టీలను ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల, ఫిబ్రవరి 20: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం (మినీ స్టేడియం)లో వేసవిలో పక్షులు, మూగజీవాల దాహం తీర్చేందుకు నీటి తొట్టీలను ఏర్పాటు చేశారు. మాజీ కౌన్సిలర్ పెండెం గణేశ్ చొరవతో మున్సిపల్ సిబ్బంది మైదానానికి ఇరువైపులా నీటి తొట్టీలను అందుబాటులో ఉంచారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గ్రామస్తురాలికి కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

రాయికల్, ఫిబ్రవరి 20: మండలంలోని ఇటిక్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 153 మందికి కంటి పరీక్షలు చేయగా, 36 మందిని శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి దవాఖానకు పంపించారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ శేఖర్, సభ్యులు మ్యాకల రమేశ్, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, కాటిపల్లి రాంరెడ్డి, కడకుంట్ల నరేశ్, కట్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో అలరించిన వీడ్కోలు వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోరుట్ల, ఫిబ్రవరి 20: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం శ్రీచైతన్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్లు శేఖర్‌రెడ్డి, రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రత్యేకాధికారి బాధ్యతల స్వీకరణ

అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 20: జగిత్యాల మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బీఎస్ లత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకాధికారికి మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మున్సిపల్ అధికారులు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

విద్యార్థులకు పతకాలు అందజేత

పతకాలు అందుకున్న విద్యార్థులతో ఎస్ఐ సందీప్

కొడిమ్యాల, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఎల్బీ స్టేడియంలో జరిగిన ఫోర్త్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్స్ సాధించారు. కాగా, గురువారం ఎస్ఐ సందీప్ చేతుల మీదుగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, కరాటే మాస్టర్ లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల(మల్యాల), ఫిబ్రవరి 20: మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన ముప్పార దేవమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, తాటిపల్లికి చెందిన ఉప్పరి పెద్ద బాబు, లంబాడిపల్లికి చెందిన సిరిగిరి సాయి, నూకపల్లికి చెందిన చెవులుమద్ది స్రవంతి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, సింగిల్ విండో చైర్మన్ సాగర్‌రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్ధం తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, నాయకులు, తదితరులున్నారు.

కుష్టు నివారణకు కృషి చేయాలి

కొడిమ్యాలలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర బృందం సభ్యులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 20: కుష్టు వ్యాధి నివారణకు వైద్య సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు కోరారు. కొడిమ్యాల, మల్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం వారు సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కుష్టు వ్యాధి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్, జిల్లా కుష్టు నియంత్రణాధికారి శ్రీనివాస్, కొడిమ్యాల మండల వైద్యాధికారి పరమేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక డంపు స్వాధీనం

ఇసుక డంపు వద్ద ఉన్న ఆర్ఐ సురేశ్

మల్లాపూర్, ఫిబ్రవరి 20: మండలంలోని వీవీరావుపేట గ్రామంలో అక్రమంగా ఇసుక డంపు ఉందనే సమాచారంతో గురువారం రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. గ్రామ శివారులో సుమారు 15 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు ఆర్ఐ సురేశ్ తెలిపారు.

రైతులకు అవగాహన

సారంగాపూర్, ఫిబ్రవరి 20: మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన హైబ్రీడ్ మక్క విత్తనాల గురించి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

కథలాపూర్, ఫిబ్రవరి 20: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మార్చి వరకు వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ పనులకు కూలీలు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్, ఈసీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

కథలాపూర్, ఫిబ్రవరి 20: కథలాపూర్ మండలం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని మైనింగ్‌శాఖ ఏడీ జయ్‌సింగ్ గురువారం పట్టుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మండల టాస్క్‌ఫోర్స్ అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పర్యటించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఆర్టీవో రామారావు, ఆర్ఐ నాగేశ్, హెడ్‌కానిస్టేబుల్ లీలానాయక్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎంపీడీవోల సంఘం కార్యవర్గం

శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 20: జగిత్యాలలో ఎంపీడీవోల ఫోరం అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించగా, ఎన్నికల అధికారిగా జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, కోశాధికారిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎన్ రమాదేవి, లచ్చాలు, సంయుక్త కార్యదర్శిగా పద్మావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా స్వరూప, ప్రచార కార్యదర్శిగా ఎం శంకర్, ఈసీ మెంబర్లుగా రవీందర్, రాం రెడ్డి, స్వాతి, వెంకటేశ్వర్ రావు ఎన్నికయ్యారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రాయికల్, ఫిబ్రవరి 20: మండలంలోని ఆలూరు గ్రామ శివారులో గల ఓ గొర్రెల షెడ్డులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఎస్ఐ సుధీర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలూరు గ్రామ శివారులోని గొర్రెల షెడ్డులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో దాడి చేసినట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 39,570 నగదుతో పాటు మూడు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బార్ అసోసియేషన్ ప్రతినిధులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి

రవీందర్‌సింగ్‌ను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

కోరుట్ల, ఫిబ్రవరి 20: పట్టణంలోని బార్ అసోసియేషన్ ప్రతినిధులను గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రవీందర్‌సింగ్‌ను న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస రావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు శ్రీధర్, సదాశివరాజు, సురేశ్, నవీన్, రాము, ప్రేమ్ సాగర్, విజయ్‌సాయి, నరేందర్, రాములు, ఉమ, దీప ఉన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా జీవాకర్‌రెడ్డి

ఆర్డీవో జీవాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 20: కోరుట్ల మండల ప్రత్యేకాధికారిగా ఆర్డీవో జీవాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో వోదెల రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛ అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, కార్యాలయ సిబ్బంది బాబుజాన్, జాన్సీ, సునీత, మధు, రాము, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అబ్బాపూర్ సోలార్ ప్లాంట్ సందర్శన

రాపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరన్

గొల్లపల్లి, ఫిబ్రవరి 20: మండలంలోని అబ్బాపూర్ సోలార్ ప్లాంట్‌ను గురువారం డీఆర్డీవో రఘువరన్ పరిశీలించారు. రాపల్లిలోని నర్సరీ, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని, ఇందుకు అవసరమ్యే స్థలం, ఖర్చు, ఇతర వివరాలు ప్లాంట్ నిర్వాహకుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సామ రామ్ రెడ్డి, ఏపీవో వేణు, తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల సంఘం నేతకు సత్కారం

కోరుట్ల, ఫిబ్రవరి 20: పట్టణానికి చెందిన తెలంగాణ ప్రజాసం